# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 03 జూన్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 315

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

పోస్టాఫీసులు.. ఆర్‌బిఐ శాఖల్లో మార్పు ఆర్‌బిఐ కీలక ప్రకటన

2లో




# ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం



2లో

- 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం
- తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ

మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. జరిగిన తప్పిదాలను సరిదిద్ది.. రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే.. ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం.

-సీఎం రేవంత్‌రెడ్డి

భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ వచ్చే
ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ తెలంగాణ
అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి




## యువతకు నైపుణ్యకల్పనే లక్ష్యం

హైదరాబాద్: తెలంగాణ యువతకు నైపుణ్యం కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యమిచ్చామని వివరించారు. జపాన్‌లోని కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ ప్రతినిధి బృందం సభ్యులతో సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి బృందం సభ్యులు భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రం.. కితాక్యూషూ నగరాల మధ్య పలు అంశాలకు సంబంధించి పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జపాన్ ప్రజలు శుభసూచకంగా భావించే ప్రతిమపై సీఎం రేవంత్‌రెడ్డి, కితాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ సంతకాలు చేశారు. దాన్ని కజుహిసా టకేచీ.. రేవంత్‌కు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అన్ని రకాల వనరులను సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచంలోని వివిధ దేశాలతో భాగస్వామ్యం ఏర్పరచుకోవడం ద్వారా రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత ఏప్రిల్‌లో నేను జపాన్‌ను సందర్శించినప్పుడు.. అక్కడి అభివృద్ధిని, మీ పనిని దగ్గరగా చూశాను. ఎకో టౌన్ మోడల్‌తో ఉన్న కిటాక్యూషూ నగరాన్ని చూసి చాలా ప్రేరణ పొందాను. హైదరాబాద్‌లోనూ అలాంటి నమూనాను అభివృద్ధి చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం జపాన్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సున్నా ఉద్గారాలు, పట్టణ ఆవిష్కరణల్లో సహకారానికి పునాది కానున్నాయి. కితాక్యూషూ నగర అభివృద్ధి తెలంగాణ రైజింగ్‌కు సరిపోయేలా ఉంది. మా విద్యార్థులు జపాన్ భాష నేర్చుకోవాలని, అక్కడి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుకుంటున్నారు. యువత ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషిచేస్తా. హైదరాబాద్, కితాక్యూషూ మధ్య విమాన కనెక్టివిటీ కోసం ప్రయత్నిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జపాన్ దేశ ఉన్నతాధికారులు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, సీఎస్ కె.రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

**హైదరాబాద్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.



2లో

## రాహుల్‌పై లేనిపోని విమర్శలు


దేశభద్రతపై బిజెపి తీరు దారుణం మండిపడ్డ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో

ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది.

2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా హరీష్ రావుకు పిసిసి చీఫ్ సవాల్

**హైదరాబాద్:** బిఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె

చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ- అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు.



## మళ్లీ కేసీఆరే సీఎం

వచ్చే మూడేళ్లలో తెలంగాణలో భారాస అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.మూడేళ్లలో మేం అధికారంలోకి రావడం ఖాయం డాలస్‌లో భారాస రజతోత్సవ సభలో కేటీఆర్ తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు అగ్రరాజ్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

హైదరాబాద్: వచ్చే మూడేళ్లలో తెలంగాణలో భారాస అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. స్వరాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలపడంలో ఏ ఒక్క అవకాశాన్నీ కేసీఆర్ నాయకత్వంలో వదులుకోలేదన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓట్లలో వెనుకబడ్డాం కానీ.. తెలంగాణను ప్రేమించడంలో ఎన్నటికీ వెనుకపడబోమని ఆయన తెలిపారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. తమకు తెలంగాణ అభివృద్ధే మొదటి ప్రాధాన్యమని చెప్పారు. ప్రవాస తెలంగాణవాసులు స్వరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అమెరికాలోని డాలస్‌లో సోమవారం ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు, భారాస రజతోత్సవాల్లో కేటీఆర్ ప్రసంగించారు. 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో, 10 ఏళ్ల భారాస ప్రభుత్వ ప్రయాణంలో తెలంగాణ సాధించిన విజయాలను కేటీఆర్ ప్రస్తావించారు. 'దశాబ్ది ఉత్సవాల నాడు తెలంగాణ గడ్డ మీద ఎలాంటి



ఉత్సాహం కనిపించిందో.. ఇవాళ డాలస్‌లోనూ అదే జోష్ కనిపిస్తుంది. ఇవాళ నాకు అమెరికాలో ఉన్నట్టు అనిపించడం లేదు. వేల సంఖ్యలో తరలివచ్చిన మిమ్మల్ని చూస్తుంటే హైదరాబాద్‌లో ఉన్నట్టే అనిపిస్తుంది. తెలంగాణ ఏర్పడిన కొత్తలో 2015లో పెట్టుబడుల కోసం డాలస్ వచ్చాను. ఆనాడు ఆత్మవిశ్వాసంతో.. భవిష్యత్తు మీద నమ్మకంతో.. తెలంగాణ తరఫున కేసీఆర్ దూతలుగా మేము చెప్పిన మాటలు, చేసిన వాగ్దానాలు నెరవేర్చడంతోపాటు చెప్పనివి కూడా ఎన్నో చేసి చూపించినందుకు గర్వంగా అనిపిస్తుంది. అమెరికాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఎన్నారైలను చూసి తెలంగాణ తల్లి గర్విస్తుంది. ఖండాలను దాటి

వచ్చి తెలంగాణ జెండాను రెపరెపలాడిస్తున్న మీ నైపుణ్యం, మీ విజ్ఞానం, మీ దక్షతకు వందనం.ఇక్కడ కనిపిస్తున్న ఆడబిడ్డలు.. పుట్టిన గడ్డకు వేల మైళ్ల దూరంలో ఉన్నా ఏనాడు బతుకమ్మను మరిచిపోలేదు. పిల్లలకు భారతీయ సంస్కృతిని నేర్పిస్తున్న ఆడబిడ్డలందరికీ హృదయపూర్వక వందనం.

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర




న్యూఢిల్లీ: అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్

టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు.

# అభివృద్ధిలో కెసిఆర్..అబద్దాలో రేవంత్ అగ్రగామి

హైదరాబాద్: అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు

ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.



అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికా రులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్‌బుక్‌లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్‌రావు అన్నారు.

## రాహుల్‌పై లేనిపోని విమర్శలు

హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి బీజేపీ నేతలపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ముఖ్యంగా రాహుల్ గాంధీపై లేనిపోని విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన, దేశ భద్రతపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిష్క్రియాపరత్వాన్ని పరోక్షంగా ఎండగట్టారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పాకిస్తాన్ మిలిటెంట్లు- దేశంలోకి చొరబడి 26 మందిని కాల్చి చంపారని, కాశ్మీర్‌లోని పార్క్‌లో ఉగ్రవాదులు హింస సృష్టించేసరికి కేంద్ర ఇంటలిజెన్స్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దేశంలో ఇటు-వంటి ఘటనలు జరుగుతుంటే ప్రధాని మోదీ రాహుల్ గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోగా, బీజేపీ నేతలు విమర్శలకు పాల్పడటం దుర్మార్గమని చెప్పారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లాంటి నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మీరు నిద్రలో ఉండి విమర్శలు చేస్తే

మేము చూస్తూ ఊరుకోం అంటూ హెచ్చరించారు. తప్పులు మీరు చేస్తే, ప్రతిపక్ష నాయకుడిపై నింద వేయడం సరికాదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో తలెత్తిన ఉద్రిక్తతల సమయంలో దేశ ప్రజలు ప్రధానమంత్రి మోడీ యుద్ధం చేస్తారని భావించారని జగ్గారెడ్డి అన్నారు. కానీ అకస్మాత్తుగా యుద్ధం ఆగిపోయిందని, ఈ ప్రకటనను మోదీ కాకుండా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేయడం విచారకరమని మండిపడ్డారు. దేశప్రజలకి యుద్ధం ఆగిందని మోదీ చెప్పాల్సినప్పుడు ట్రంప్ చెప్పడమేంటో అంటూ ప్రశ్నించారు. ఇదే సందర్భంలో ఇందిరాగాంధీ అధికారంలో ఉన్న సమయంలో అమెరికా జోక్యాన్ని ఎలా తిరస్కరించిందో గుర్తు చేశారు. వాజ్‌పాయి జన్మదినం రోజున ప్రధాని మోదీ పాకిస్తాన్ వెళ్లడం, అక్కడ నవాజ్ షరీఫ్ తల్లి కాళ్లను మొక్కడం వంటి సంఘటనలను జగ్గారెడ్డి గుర్తుచేశారు. ఇలాంటి సమయంలో మేమేంటన్నట్లు రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం సరైంది కాదఅని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ గాంధీ వేసే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని, లేకపోతే విమర్శలు చేయడం మానుకోవాలి. వాస్తవాలు వెలికి తీయడమే కాంగ్రెస్ బాధ్యత. దాన్ని తప్పుగా చిత్రీకరించబోద్దని ఆయన వ్యాఖ్యానించారు.

# ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం

హైదరాబాద్: తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047



నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా


అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై సస్పెండ్ చేయండి

**హైదరాబాద్:** గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నోటీసులు కాదు.. దమ్ముంటే సస్పెండ్ చేయండంటూ పార్టీ అధిష్టానానికి ఆయన సవాల్ విసిరారు. పార్టీ అధిష్టానం నోటీసులు జారీ చేస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాజా సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పార్టీ హద్దులను అతిక్రమించడంతో ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకునేందుకు అటు- జాతీయ, ఇటు రాష్ట్ర పార్టీ నాయకత్వం సిద్ధమైంది. గత కొద్ది రోజులుగా పార్టీపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తిని వినిపిస్తున్నారు. దీంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోనేందుకు జాతీయ నాయకత్వం సిద్ధమైంది. అందులోభాగంగా రాష్ట్ర నాయకత్వానికి కీలక సూచనలు చేసింది. దాంతో రాష్ట్ర క్రమశిక్షణ సంఘం నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇదే విషయం అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే రాజా సింగ్ సోమవారం కాస్తా ఘాటుగానే ప్రతిస్పందించారు. తనకు నోటీసులు ఇవ్వడమేంటి.. దమ్ముంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయడంటూ పార్టీ అధిష్టానానికి సూటిగా సవాల్ విసిరారు.రాష్ట్రంలోని పలువురు సీనియర్లపై ఎమ్మెల్యే రాజాసింగ్ వరుసగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ఈ విషయాన్ని కేంద్ర నాయకత్వం దృష్టికి రాష్ట్ర నాయకత్వం తీసుకు వెళ్లింది. దీంతో కేంద్ర నాయకత్వం రాజాసింగ్‌పై దృష్టి సారించింది. అందులోభాగంగా అతడికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు- సమాచారం.

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది.




2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్‌లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ పక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవ డానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది.

# విద్యారంగ పటిష్టత..నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిడంద్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌలిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు.

వేగుచుక్క

# ఏళ్లు గడిచినా.. వెతలు తీరలే.

## 2002లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు నోషనల్ సీనియారిటీ వర్తింపజేయాలి.

(వేగుచుక్క న్యూస్):

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలకు కౌన్సిలింగ్ విధానము ప్రవేశ పెట్టినప్పుడు తొలుత కేడరు వారిగా బదిలీలు, ఆ తర్వాత కేడర్ వారి పదోన్నతులు, ఆఖరుగా నియామకాల ద్వారా కొత్త ఉపాధ్యాయులను మిగిలిపోయిన వేకెన్సీలలో పోస్టింగ్ ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం 1998లో అమల్లోకి తెచ్చింది. ఆ షెడ్యూల్ ప్రకారమే కొద్దికాలం నెలనెలా పదోన్నతులు ఇచ్చే విధానం కూడా ఉండేది. ఖాళీ అయిన పోస్టులకు వెంటనే ఉపాధ్యాయులు నియామకం జరగడంతో బోధన ఆటంకం లేకుండా జరిగే పరిస్థితి ఉండేది.

జిల్లా పరిషత్ /ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏడు సబ్జెక్టుల బోధన జరుగుతున్నప్పటికీ ఐదు సబ్జెక్టులకే ప్రత్యేకంగా స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఉపాధ్యాయుడు ఉండేవారు. ఇంగ్లీషు మరియు భౌతిక రసాయన శాస్త్ర సబ్జెక్టుల బోధనకు పాఠశాలల్లోప్రత్యేకంగా ఉపాధ్యాయులు లేరు. ఆ మేరకు గురుకులాల్లో ప్రత్యేకంగా ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్ సబ్జెక్టుల బోధనకు 7 పోస్టులతో కూడిన ప్రత్యేక స్టాఫ్ ప్యాటర్ను ఉంది. అదే స్టాఫ్ ప్యాటర్ను జిల్లా పరిషత్ /ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరిన నేపథ్యంలో 2001 సంవత్సరంలో ప్రభుత్వం ఒక విధానం నిర్ణయం తీసుకొని, కొత్త స్టాఫ్ ప్యాటర్ను అమలు చేయడానికి ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఇంగ్లీషు, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కావలసిన అర్హతలను నిర్ణయించే ఉత్తర్వులను ఆలస్యంగా ప్రభుత్వం ఇచ్చింది. అప్పటికే డిఎస్సి 2002 నోటిఫికేషన్ వచ్చి పరీక్షలు జరిగాయి. ఫలితాలు వచ్చే క్రమంలో ఇన్ సర్వీస్ టీచర్లకు పదోన్నతులు ఆలస్యమైతే, డి.ఎస్.సి 2002 వారికి ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్ పోస్టుల్లో నియామకాలు ఇస్తే వారే సీనియర్లుగా మారుతారనే ఆందోళనను ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. కనుక పదోన్నతుల తర్వాతే డి.ఎస్.సి నియామకాలు చేయాలని కోరిన మేరకు ప్రభుత్వం అంగీకరించింది. కానీ నూతన నియామకాల కన్నా ముందే అర్హతలను నిర్ణయించి 2002 మే నెలలో తగిన ఉత్తర్వులు ఇచ్చి విద్యా సంవత్సరం ప్రారంభించే లోగా పదోన్నతులు పూర్తిచేయాలని , ఆ తర్వాత నూతన నియామకాలు జరుపాలని ప్రభుత్వం పదోన్నతులు, నియామకాల కౌన్సిలింగ్ కోసం షెడ్యూల్ విడుదల చేసింది. కానీ పదోన్నతులకు ఉపాధ్యాయుల అర్హతల విషయంలో కొందరు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ను ఆశ్రయించగా పదోన్నతుల కౌన్సిలింగ్ షెడ్యూల్ వాయిదా పడింది. ఈలోగా డీఎస్సీ 2002 ఫలితాలు వచ్చాయి. స్కూల్ అసిస్టెంట్ అర్హతల కొరకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ట్రిబ్యునల్ కొన్ని షరతులతో అనుమతించింది . ఇక కౌన్సిలింగ్ షెడ్యూలు అమలు చేయడమే తరువాయి. 1989, 1994, 1976, 1998 డిఎస్సి బ్యాచుల సెకండ్ గ్రేడ్ టీచర్లను నిరాశకు గురిచేస్తూ ప్రభుత్వం పదోన్నతుల షెడ్యూల్ ను వాయిదా వేస్తూ 15 - 9 - 2002 నాడు ఆదేశాలిచ్చింది.పదోన్నతుల షెడ్యూల్లో జాప్యంతో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరే పరిస్థితి లేదని, కనీసం నూతన నియామకాలు పూర్తిచేసి ఉపాధ్యాయుల కొరత తీర్చే ప్రయత్నం చేయాలని, డీఎస్సీ నియామకాల కోసం కౌన్సెలింగ్ షెడ్యూలు ను ప్రభుత్వం విడుదల చేసింది. కానీ రంగారెడ్డి జిల్లాకు చెందిన పదోన్నతి పొందబోయే కొంతమంది సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులు ముందు డీఎస్సీ 2002 వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తే ఇన్సర్వీస్ టీచర్లమైన తాము జూనియర్లు గా మారే ప్రమాదం ఉందని మరోసారి సమస్యను అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. ఆ మేరకు ట్రిబునల్ స్పందించి %వాూ% 8812 /2022 ద్వారా వారి సీనియార్టీ తుదితీర్పుకు లోబడి ఉండాలని, డిఎస్సీ 2002 వారి నియామకాలను షరతులతో ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించింది. ఆ మేరకు డిఎస్సి 2002 నియామక పత్రాలను "the seniority will be fixed subject to the outcome of result onOA No 8812/2002 " అనే షరతుతో ఇస్తూ 2002 అక్టోబర్ 17 నాడు పాఠశాలలో రిపోర్టు చేయుటకు ఆదేశాలిచ్చింది.

తరువాత అక్టోబర్ 20 నుంచి 24 వరకు పదోన్నతుల కోసం ప్రభుత్వం 16 -10 -2002 నాడు కౌన్సిలింగ్ షెడ్యూలు ను విడుదల చేసింది. వీరంతా నవంబర్ 1వ తేదీన విధుల్లో చేరాలని కూడా వివరణ ఇచ్చింది. అయితే పదోన్నతులకు నూతన నియామకాలకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉన్నప్పటికీ ట్రిబ్యునల్ ఉత్తర్వుల ప్రకారము పదోన్నతులు పొందిన వారే సీనియర్లుగా మారుతారని ఉన్నతాధికారులు,ఉపాధ్యాయ సంఘాల నాయకత్వాలు చెప్పారు.

కానీ 2009,2018, 2024లో జరిగిన ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల సీనియార్టీ లిస్టులలో ఆనాటి ట్రిబ్యునల్ ఉత్తర్వులను పట్టించుకోకుండానే డిఎస్ సి 2002 నూతన నియామకపు వారినే సీనియర్లుగా పరిగణించి పదోన్నతులు ఇచ్చారు. ఈ విషయాన్ని పలుమార్లు బాధిత ఉపాధ్యాయులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు. దీనితో మనోవేదన గురైన కొందరు పదోన్నతులు పొందబోయే ఉపాధ్యాయులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా డీఎస్సీ 2002 వారి కంటే ముందు నోషనల్ గా సీనియార్టీని పరిగణించాలని సూచించి ంది. అయినను ప్రభుత్వం జాప్యం చేస్తూ నోషనల్ సీనియార్టీ ఇవ్వకపోవడంతో వీరు పదోన్నతుల్లో తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. పదోన్నతుల విషయాల్లో కూడా నష్టాన్ని పొందు తున్నారు. రాష్ట్రవ్యాప్తం గా సుమారు 7000 మంది ఉపాధ్యాయులకు ఈ అన్యాయం జరుగుతుంది. కనుక ప్రభుత్వం స్పందించి డీఎస్సీ 2002 బ్యాచ్ ఉపాధ్యాయుల కంటే ముందు ఇన్సర్వీస్ ఉపాధ్యాయుల సీనియార్టీని పరిగణించడం ద్వారా న్యాయం చేస్త, కోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయాలని వారు కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, కోర్టు ధిక్కారం జరుగకుండా చర్యలు తీసుకోవాలి. సర్వీసులో సీనియర్లుగా ఉన్న వారికి సహజ న్యాయం జరిగేలా చూడాలి.



- వెనిగళ్ళ సురేష్,
అధ్యక్షుడు, టిపిటిఎఫ్,
నిజామాబాద్ జిల్లా శాఖ,
సెల్ నం: 99595 27340.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో "కాకతీయ" హవా.

## - విద్యార్థులను అభినందించిన విద్యా సంస్థల చైర్ పర్సన్ సీహెచ్. విజయ లక్ష్మీ.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 2:

జేఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాలలో కాకతీయ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. ఈ మేరకు కాకతీయ విద్యా సంస్థల చైర్ పర్సన్ సీహెచ్. విజయ లక్ష్మీ సోమవారం మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. జేఈఈ ఫలితాల్లో సాయి సర్వజిత్ 347, శివ 1299, ఎం. శ్రీకాంత్ 6383, వేదాక్షర్ 9524 జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఐఐటీ, నీట్, ఎంసెట్ అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్. రామోజిరావు మాట్లాడుతూ, తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి సత్తా చాటారని అన్నారు. కాకతీయ డైరెక్టర్ సీహెచ్. తేజస్వని మాట్లాడుతూ, ఈ అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి కాకతీయ ఐఐటీ, నీట్, ఎంసెట్ అకాడమీ లోని ప్రత్యేక పాఠ్య ప్రణాళిక, యాజమాన్య నిరంతర పర్యవేక్షణ, వారాంతపు పరీక్షలే ముఖ్య కారణమని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యా సంస్థల ప్రిన్సిపల్ సందీప్కులకర్ణి,

వైస్ ప్రిన్సిపల్ విధిత గౌడ్, శ్యాం, జ్యోష్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండెల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువుకోకూడదా? అన్న మౌలిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది.

ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు.

# టీయూసిఐ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

## - జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.నరేందర్, ఎం.సుధాకర్.

వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 2:

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) జిల్లా ప్రథమ మహాసభ జయప్రదంగా ముగిసింది. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ, టీయుసీఐ జిల్లా మహాసభలో గత పోరాటాలను సమీక్షించుకుని భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకు న్నామన్నారు. మహాసభలో పలు తీర్మానాలను చేయడం జరిగిందన్నారు.





1.ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలి. 2. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి. 3.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలి. 4.పని గంటల పెంపుదల నిర్ణయాన్ని విరమించుకోవాలి. 5.కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

ఈ మహాసభలో టీయూసిఐ నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. టీయూసిఐ జిల్లా నూతన కార్యవర్గం: అధ్యక్షుడిగా ఎం.నరేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.సుధాకర్ ఉపాధ్యక్షులుగా ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ సహాయ కార్యదర్శులుగా బి.మల్లేష్, డి.కిషన్ కోశాధికారిగా పి.సాయన్న కార్యవర్గ సభ్యులుగా మురళి, లక్ష్మణ్, రాజేశ్వర్, కిరణ్, లక్ష్మి, రెహానా, ఫాతిమా, లింగం, రవి, గంగాధర్, మక్కన్న మరియు 07 కో ఆప్షన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నూతన కార్యవర్గంతో టీయూసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం ప్రతిజ్ఞ చేయించారు.

# గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించాలి

**నిజామాబాద్,:** సెల్ఫోన్లు అందుబాటులోకి వచ్చాక రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. పిల్ల్లో సృజనాత్మకతను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకు పుస్తక పఠనం అవసరం. ఇది గ్రంథాలయాలతోనే సాధ్యం. అయితే ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్నెట్ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి

తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదువేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు.

# విద్యారంగ బడ్జెట్ పెరగాలి

## అప్పుడే విద్యారంగ అభివృద్ధి సాధ్యం



న్యూఢిల్లీ: కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్రం విద్యారంగానికి తన బడ్జెట్లో అత్యధికంగా 25శాతం నిధులను కేటాయించగా వెనుకబడిన రాష్ట్రంగా చెప్పుకొనే బీహార్ తన బడ్జెట్లో విద్యకు 19శాతం నిధుల్ని కేటాయించింది. చివరకు జార్ఖండ్ కూడా తన బడ్జెట్లో 16శాతం నిధుల్ని కేటాయించింది. ఒక్క తెలంగాణ మినహా దాదాపుగా అన్ని రాష్ట్రాలు విద్యారంగానికి తమ బడ్జెట్లలో 10శాతం నుంచి 16శాతం నిధులు కేటాయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీఆర్ఎస్ ఇండియా అనే సంస్థ రూపొందించిన 'స్టేట్ ఆఫ్ స్టేట్ ఫైనాన్సెస్' రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు అనే నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయి. 2014-15 బ్జడెట్లో 10.89శాతం నిధులను కేటాయించిన 2021-22లో రాష్ట్ర బ్జడెట్ పరిమాణం రూ.2 లక్షల 30 వేల కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించినది రూ.15,608 కోట్లు (6.78శాతం). తెలంగాణలో అక్షరాస్యత రేటు 71.08 శాతం. దేశంలో అక్షరాస్యత సగటు రేటు 77.7శాతం. అక్షరాస్యతలో దేశంలో తెలంగాణది 24వ స్థానం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 281 బీసీ గురుకులాలు; 192 మైనార్టీ గురుకులాలు ఉండగా వీటిల్లో ఒక్కదానికి కూడా సొంత బిల్డింగ్ లేదు. 268 ఎస్సీ గురుకులాలు ఉండగా అందులో 150 ఇప్పటికీ కిరాయి భవనాల్లో ఉన్నాయి. 180 ఎస్టీ గురుకులాలు ఉండగా అందులో 30 ఇంకా అద్దె భవనాల్లో ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లు 1700కు పైగా ఉండగా అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ భవనాల్లో అత్యధికం శిథిలావస్థకు చేరాయి. స్టూడెంట్ల సంఖ్యకు సరిపడా డార్మెటరీలు, డైనింగ్ హాల్స్, వాష్రూములు లేవు. బాత్రూములకు రోజూ నీరు రాదు. దాంతో 3, 4 రోజులకొకసారి మాత్రమే స్టూడెంట్లు స్నానం చేయగలుగుతున్నారు.తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అని ప్రకటించిన సిఎం రేవంత్ ముందుగా ఉన్న సంక్షేమ స్కూళ్లను పటిష్టం చేయాల్సి ఉంది.

# ఓపెన్ అయిపోయిన ఐశ్వర్యరాయ్





బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ బచ్చన్, భారత క్రికెటర్ విరాట్ కోహ్లీపై ప్రశంసలు కురిపించింది. కోహ్లీ ఆటలో కనిపించే పట్టుదల, ఆగ్రహం, ఫోకస్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయని ఆమె వ్యాఖ్యానించింది. ఈ క్లిప్పింగ్‌ని సోషల్మీడియాలో వైరల్ చేస్తోన్న కోహ్లీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అయిపోతున్నారు. ప్రపంచ సుందరి అయిన ఐశ్వర్యరాయ్‌తో కూడా తమ అభిమాన క్రికెటర్ ప్రశంసలు అందుకున్నాడంటూ కాలర్ ఎగరేస్తున్నారు. ఐశ్వర్యరాయ్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మ్షారాయి.

ఫార్మాట్ ఏదైనా రికార్డులు క్రియేట్ చేయడమే రన్ మెషీన్ కోహ్లీ పని. ఆటతీరుతో కాదు తన ఎక్స్‌ప్రెషన్స్‌తో కూడా చాలామంది అభిమానులను సొంతం చేసుకున్నాడీ లెజెండ్. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సహచర బ్యాట్స్‌మెన్‌ని ప్రోత్సహిస్తూ పరుగులు రాబట్టే కోహ్లీ... ఫీలింగ్ సమయంలో మైదానంలో చిరుతలా కదులుతూ ఉంటారు. వికెట్ పడగానే అతడు చేసుకునే సెలబ్రేషన్స్ భలే ఆకట్టుకుంటుంటాయి. కఠిన సమయాల్లో కనబరిచే ఆవేశం ఎంతోమందికి ఇష్టం. అందుకే సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు అందరూ కోహ్లీకి అభిమానులే. తాజాగా ప్రపంచ సుందరి ఐశ్వర్యరాయ్ కూడా కోహ్లీపై తనకున్న అభిమానాన్ని చాటుకుంది. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐశ్వర్యరాయ్... కోహ్లీ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. 'విరాట్ కోహ్లీ అగ్రెసివ్ ఆటశైలి నాకు చాలా ఇష్టం. తనకు క్రికెట్ పట్ల ఉన్న అభిరుచి, పట్టుదల, ఆటపై చూపించే ఫోకస్ నిజంగా ప్రశంసనీయం' అని కొనియాడింది ఐశ్వర్య. ఇందుకు సంబంధించి క్లిప్పింగ్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా కోహ్లీ ఫ్యాన్స్ ఆ వీడియో తెగ వైరల్ చేస్తున్నారు. క్రికెట్ కింగ్ అయిన కోహ్లీని ఎవరైనా ఇష్టపడాల్సిందేనని కొందరు కామెంట్ చేస్తుండగా.. ఐశ్వర్యరాయ్ ఎలాంటి దాపరికాలు లేకుండా కోహ్లీ గురించి తన మనసులోని మాట బయటపెట్టడం అభినందనీయమని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

2017లో ముంబయిలో జరిగిన కోహ్లీ, అనుష్క వివాహ రిసెప్షన్ వేడుకలో ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్‌తో కలిసి హాజరైంది. ఈ సందర్భంగా ఆమె మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన లెహంగా ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2020లో కోవిడ్ సహాయ నిధుల కోసం నిర్వహించిన 'ఐ ఫర్ ఇండియా' వర్చువల్ కాన్సర్ట్‌లో విరాట్ కోహ్లీ, ఐశ్వర్యరాయ్ పాల్గొన్నారు.

# కిచ్చా సుదీప్‌తో సీక్రెట్ రిలేషన్ షిప్..



నేచురల్ స్టార్ నాని ఇప్పుడు 'హిట్ 3' సక్సెస్ జోష్ లో ఉన్నారు. మేడే సందర్భంగా థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబడుతోంది. రెండు రోజుల్లోనే రూ. 60 కోట్లకు పైగా కలెక్షన్స్ సాధించినట్లుగా మేకర్స్ అఫిషియల్ గా అనౌన్స్ చేసారు. ఈ సంగతి అటుంచితే నానికి కన్నడ హీరో కిచ్చా సుదీప్ కి మంచి సాన్నిహిత్యం ఉందనే విషయం తెలిసిందే. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో తమ రిలేషన్ పై నాని షాకింగ్ కామెంట్స్ చేసారు.

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన 'ఈగ' సినిమాలో కిచ్చా సుదీప్, నాని కలిసి నటించారు. 2012లో వచ్చిన ఈ చిత్రం ఎంత పెద్ద హిట్టయ్యిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పటి నుంచీ సుదీప్ – నానిల మధ్య ఫ్రెండ్ షిప్ ఏర్పడింది. ఇద్దరూ తరచుగా కలుసుకుంటూ ఉంటారు. నాని బెంగుళూరు వెళ్తే సుదీప్ ని కలుస్తాడు.. సుదీప్ హైదరాబాద్ లో ఉంటే నానిని మీట్ అవుతాడు. 'హిట్ 3' ప్రమోషన్స్ లో భాగంగా నాని ఇటీవల బెంగుళూరు వెళ్లారు. ఈ సందర్భంగా ఓ కన్నడ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు ఆసక్తికరమైన సమాధానాలు చెప్పారు.

"కిచ్చా సుదీప్, నాని మధ్య సీక్రెట్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ ఉందనే ఓ రూమర్ ఉంది. దీనిపై ఏమంటారు?" అని యాంకర్ ప్రశ్నించాడు. నాని స్పందిస్తూ "దురదృష్టవశాత్తు ఇది నిజమే" అని అన్నారు. ఇద్దరి మధ్య లవ్ ఉందా? ఎఫైర్ ఉందా? అని అడిగితే.. అవును ఉందని జవాబిచ్చారు. సుదీప్ భార్య ప్రియాతో సహా మిగతా అందరికీ ఈ విషయం తెలుసని, తమది ఓపెన్ రిలేషన్ షిప్ అని నాని చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గతంలో సుదీప్ ని కూడా ఇదే విషయం మీద ప్రశ్నించారు. "తెలుగు సినిమా యాక్టర్ నాని తరచుగా సుదీప్ ని కలవడానికి బెంగుళూరు వస్తున్నాడు. ఇద్దరి మధ్య లాంగ్ డిస్టెన్స్ రిలేషన్ షిప్ నడుస్తోందని అంటున్నారు. నిజమేనా?" అని యాంకర్ ప్రశ్నించగా.. "నేను హైదరాబాద్ వెళ్ళినప్పుడు అతన్ని కలుస్తాను. అతను ఇక్కడికి వచ్చినప్పుడు నన్ను కలుస్తాడు" అని సుదీప్ సమాధానమిచ్చారు. రీసెంట్ గా నాని చెప్పిన వీడియో క్లిప్పింగ్ కి సుదీప్ ఇంటర్వ్యూని జోడించి వైరల్ చేస్తున్నారు.

# 'పెద్ది'లో ఐటెమ్ సాంగ్?..




రామ్ చరణ్ నటిస్తున్న భారీ చిత్రం 'పెద్ది'లో ప్రముఖ నటి శ్రీలీల ఐటెం సాంగ్‌లో నటించనుందని టాలీవుడ్ వర్గాల్లో గాసిప్ చక్కర్లు కొడుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఐటెం సాంగ్ కోసం శ్రీలీలను సంప్రదించారని, అయితే ఆమె ఇంకా అంగీకారం తెలపలేదని సమాచారం. ప్రస్తుతం ఈ వార్తపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఇది నిజమా లేదా అన్న అనుమానాలు నెలకొన్నాయి.

పాత సినిమాలల్లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ప్రత్యేకంగా నటీమణులు ఉండేవారు. జ్యోతిలక్ష్మి, జయమాలిని, అనురాధ, సిల్క్‌స్మిత, ఆల్ఫాన్సా.. ఇలా ఎంతోమంది ఐటెం గర్ల్స్ తెలుగు సినీ ప్రేక్షకుల్ని తమ అందచందాలు, డ్యాన్సులతో అలరించారు. ఆ తర్వాత బాలీవుడ్ తారలు, ఫారిన్ అమ్మాయిలతోనూ కొన్ని సాంగ్స్ చేయించారు. అయితే కాలం మారడంతో ట్రెండ్ కూడా మారిపోయింది. ఇప్పుడు స్టార్ హీరోయిన్లు కూడా ఐటెం సాంగ్స్‌కి సై అంటున్నారు. ప్రేక్షకుల టేస్ట్‌కి అనుగుణంగా దర్శక నిర్మాతలు కూడా వారికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'పుష్ప' మూవీలో ఊ అంటావా మావ.. ఊ ఊ అంటావా మావా.. అంటూ సమంత అల్లు అర్జున్‌తో చిందులేస్తే జనాలు ఎగబడి చూశారు. అప్పటివరకు హోమ్లీ పాత్రలు, గ్లామర్ రోల్స్ చేసే సమంత ఐటెం సాంగ్ చేస్తుందంటే జనాలు నోరెళ్లబెట్టారు. తీరా సాంగ్‌లో దుమ్ములేపి ఆ చిత్ర విజయంలో కీరోల్ ప్లే చేసింది. ఇక 'పుష్ప 2'లో కిస్సిక్ అంటూ శ్రీలీల కూడా సందడి చేసింది. అయితే సమంత చూపించిన గ్రేస్ అండ్ హాట్‌నెస్‌లో సగం కూడా శ్రీలీల మ్యాచ్ చేయలేకపోయిందని చాలామంది పెదవి విరిచారు. హీరోయిన్లతో ఐటెం సాంగ్స్ చేసే ట్రెండ్‌కి మంచి రెస్పాన్స్ వస్తుండటంతో మేకర్స్ దానిపై ఫోకస్ పెట్టారు. రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబినేషన్లో తెరకెక్కుతోన్న 'పెద్ది'లోనూ మంచి ఐటెం సాంగ్ ఉందట. దీనికోసం మేకర్స్ శ్రీలీలని తీసుకున్నట్లు తెలుస్తోంది. 'పుష్ప 2'లో నిరాశ పరిచినా ఈ మూవీలో తన గ్రేస్, హాట్‌నెస్‌తో రెచ్చిపోవాలని శ్రీలీల ఫిక్స్ అయిందట. అటు రామ్‌చరణ్ మంచి డ్యాన్సర్ కావడంతో ఆ విషయంలో తనకి పోటీ ఇచ్చేందుకు తెగ కష్టపడుతోందట. ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన ఫుల్ ఎనర్జిటిక్ మాస్ పాట ప్రేక్షకులకి పూనకాలు తెప్పించేలా ఉంటుందని అంటున్నారు. శ్రీలీల కూడా మంచి డ్యాన్సర్ కావడంతో ఇద్దరి స్టెప్పులతో థియేటర్లు దద్దరిల్లడం ఖాయమని అంటున్నారు. అయితే దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

'గేమ్ ఛేంజర్' నిరాశపరచడంతో 'పెద్ది'పై రామ్‌చరణ్ చాలా ఆశలు పెట్టుకున్నాడు. రంగస్థలం తరహాలో రా అండ్ రస్టిక్ లుక్‌లో అదరగొట్టేస్తున్నాడు. ఇటీవల వదిలిన గ్లింప్స్‌లో ఆయన లుక్, పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంది. చివర్లో చెర్రీ కొట్టే క్రికెట్ షాట్ అయితే నెక్స్ట్ లెవల్. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. మరోవైపు శ్రీలీల నటించిన 'రాబిన్‌హుడ్' మూవీ ఇటీవలే విడుదలైన డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె రవితేజతో 'మాస్ జాతర'లో నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే రిలీజ్ కానుంది. ఇక బాలీవుడ్‌లోనూ వరుస ఆఫర్లు దక్కించుకుంటూ దూకుడు మీదుంది ఈ డాక్టరమ్మ.

# ఇంట్రెస్ట్ లేదు



తమిళ నటుడు అజిత్ కుమార్ తాజాగా రాజకీయాలపై స్పందించారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావచ్చని, నటీనటులపై ఎలాంటి ఆంక్షలు లేవని చెప్పారు. తన స్నేహితుడు విజయ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టడం సాహసోపేతమైన నిర్ణయమని పేర్కొన్నారు. అయితే, తనకు మాత్రం రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చే నటులకు తాను పూర్తిగా మద్దతు ఉంటానన్నారు. వ్యవస్థలో మార్పు తేవాలన్న నమ్మకం ఉన్నవారెవరికైనా విజయం లభించాలని ఆకాంక్షించారు అజిత్.

తమిళనాడులో రాజకీయాలకు, సినీ రంగానికి అవినాభావ సంబంధముంది. సినీ రంగం నుంచి వచ్చి ఎంజీఆర్, కరుణానిధి, జయలలిత ముఖ్యమంత్రులై ఆ రాష్ట్రానికి దశాబ్దాల పాటు సేవలందించారు. సూపర్‌స్టార్ రజినీకాంత్ కూడా రాజకీయాల్లో వస్తానని ఫ్యాన్స్‌ని ఊరించి ఊరించి చివరికి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. తాజాగా నటుడు విజయ్ సొంత పార్టీ పెట్టుకుని 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలోనే స్టార్ అజిత్ పొలిటికల్ ఎంట్రీలపైనా చర్చ జరుగుతూ వస్తోంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆమె వారసురాలిగా అజిత్ అన్నాడీఎంకే పగ్గాలు చేపట్టనున్నాడంటూ అప్పట్లో వార్తలొచ్చినా అది జరగలేదు. ఓవైపు సినిమాలు, మరోవైపు కారు రేసులతో అజిత్ తీరిక లేకుండా గడుపుతున్నాడు. సినీ రంగంలోకి వచ్చి 33 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాజాగా మీడియాతో మాట్లాడిన అజిత్ రాజకీయాపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు.

ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావొచ్చని.. ఇందులో నటీనటులకు ఎలాంటి ఆంక్షలు లేవన్నా అజిత్ కుమార్. తన మిత్రుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం సాహసోపేతమైన నిర్ణయన్న అజిత్... తనకు మాత్రం రాజకీయాల్లోకి రావాలన్న ఆశ లేదన్నారు. రాజకీయాల్లోకి వెళ్లాలనుకునే నటులకు తాను మద్దతు ప్రకటిస్తానని అన్నారు. రాజకీయాల్లో మార్పు తీసుకురాగలననే నమ్మకం ఉన్నవారు ఎవరైనా సరే విజయం సాధించాలని కోరుకుంటానన్నారు. పద్మభూషణ్ అవార్డు తీసుకోవడానికి రాష్ట్రపతి భవన్‌కి వెళ్లినప్పుడు అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి తాను ఆశ్చర్యపోయానని అన్నారు అజిత్. రాజకీయ నాయకులు ఎలాంటి జీవితం గడుపుతున్నారో అప్పుడే తనకు అర్థమైందన్నారు. 140 కోట్ల జనాభా కలిసిన మనదేశంలోని విభిన్న జాతులు, మతాలు, కులాలు, భాషలకు చెందిన వారిని ఏకతాటిపై నడిపించడం కేవలం రాజకీయ నేతలకే సాధ్యమని అభిప్రాయపడ్డారు.

# అందరూ చెడ్డవారు కాకపోవచ్చు..



'ఊటీ నుంచి కోయంబత్తూరు వెళ్లాలని ఈ రోజు త్వరగా లేచాను.. సాయంత్రం షూట్ ఉందని అలానే ఫ్లైట్ పట్టుకుని హైదరాబాద్‌కు వచ్చాను.. కానీ కొన్ని కారణాల వల్ల ఆ షూటింగ్ క్యాన్సిల్ అయింది.. షూటింగ్ ఎలాగూ క్యాన్సిల్ అయింది కదా అని ఇంటికి వెళ్లాను.. ఇంట్లో చేయాల్సిన పనులు, పెండింగ్ వర్క్స్ చూసి షాక్ అయ్యాను.. షూటింగ్ ఉన్నప్పుడు ఇలాంటివేమీ గుర్తుకు రావు.. అంతా సవ్యంగానే ఉందనిపిస్తుంది..

కానీ సడెన్‌గా ఇలా షూటింగ్‌లకు గ్యాప్ వస్తే.. బ్రేక్ దొరికితే మాత్రం చేయాల్సిన పనులన్నీ గుర్తుకు వస్తాయి.. ఇక మా చెల్లి బర్త్ డే అని సాయంత్రం ఫోన్ చేశా.. అలా మాట్లాడుకుంటూ టైం గడిచిపోయిందంతే.. అలా కాలం త్వరత్వరగా గడిచిపోతోందంటే నేను మంచి లైఫ్‌ను లీడ్ చేస్తున్నాను అని అర్థం.. ఆ తరువాత కొన్ని ట్వీట్లకు రిప్లై ఇచ్చాను.. వర్కౌట్లు చేయడానికి టైం దొరకలేదు అని కార్డియో మాత్రమే చేశాను..

డిన్నర్ చేశా.. మళ్లీ మమ్మీ, చెల్లితో మాట్లాడా.. ఆ తరువాత నిద్రపోయాను.. చిన్న పిల్లలకు, అమ్మాయిలకు నేను ఓ సలహా ఇస్తున్నాను.. మీరు ఎవరితో ఫ్రెండ్ షిప్ చేస్తున్నారో కాస్త చూసుకోండి.. ఎవ్వరూ చెడ్డవారు కాకపోవచ్చు కానీ.. ఆ వ్యక్తి నీకు అంత మంచి వారు కాకపోవచ్చు.. ఈ రోజు నీ ఫ్రెండ్ కావొచ్చు.. రేపు నీ ఫ్రెండ్ కాకపోవచ్చు.. ఎవరితో ఫ్రెండ్ షిప్ చేయాలనేది జాగ్రత్తగా ఎంచుకోండి.. మీ తల్లిదండ్రుల్ని గౌరవించండి.. ఈ ప్రపంచంలో మనల్ని ఎక్కువగా ప్రేమించేది వాళ్లే.. వారి మాటలను గౌరవించండి.. పాటించండి.. వారిని, వారి ప్రేమను లైట్ తీసుకోకండి.. వారిచ్చే సలహాలతో ముందుకు వెళ్లండి' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం రష్మిక ఫుల్ స్వింగులో దూసుకుపోతోంది. పుష్ప 2, యానిమల్, ఛావా అంటూ రష్మిక బాలీవుడ్‌లో దుమ్ములేపేసింది. ఇక ఇప్పుడు విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యాన్ ప్రాజెక్ట్‌లో రష్మిక హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్టు సమాచారం.

# తెరపైకి కోలీవుడ్ హీరో!



విరాట్ కోహ్లీ... ప్రపంచ క్రికెట్లో పరిచయం అక్కర్లేని పేరు. రన్ మెషీన్‌గా ప్రసిద్ధి చెందిన కోహ్లీ సృష్టించిన రికార్డులు, అన్నీ ఇన్నీ కావు. క్రికెట్ దేవుడిగా కీర్తనలు అందుకున్న సచిన్ టెండూల్కర్‌నే దాటేసి ఎవరికీ సాధ్యంకాని ఎన్నోఅద్భుతాలు చేశాడు. వన్డే క్రికెట్‌లో 50 సెంచరీలు సాధించిన ఏకైక క్రికెట్‌గా రికార్డులకెక్కాడు. టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్ ఏదైనా కోహ్లీ గ్రౌండ్ దిగాడంటే దబిడిదిబిడే. ప్రపంచంలోని మేటి బౌలర్లందరినీ చితక్కొడుతూ రికార్డుల మీద రికార్డు నెలకొల్పుతూ మళ్లీ ఇలాంటి క్రికెటర్ రాబోడు అంటూ విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం జరుగుతోన్న ఐపీఎల్‌లో కోహ్లీ రికార్డులకు కొదువలేదు. 18 ఏళ్లుగా ఒకే జట్టుకి ఆడుతున్న ఏకైక క్రికెటర్‌గానే కాదు.. అత్యధిక పరుగుల రికార్డు సైతం అతడిపైనే ఉంది. గతేడాది టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, వన్డే, టెస్టు ఫార్మాట్లతో కొనసాగుతున్నాడు.

ఇంతటి ప్రసిద్ధి చెందిన కోహ్లీ లాంటి క్రికెటర్ జీవితాన్ని బయోపిక్‌గా తీస్తే ఎంతోమందికి ఇన్‌స్పిరేషన్‌గా ఉంటుంది. గతంలో మహేంద్రసింగ్ సింగ్ ధోనీ బయోపిక్ మంచి విజయం సాధించగా.. ఇప్పుడు కోహ్లీ బయోపిక్ కూడా పట్టాలెక్కనుందని వార్తలొస్తున్నాయి. ఇందులో రామ్‌చరణ్ నటించనున్నాడంటూ కొంతకాలంగా ప్రచారం జరగ్గా.. ఇప్పుడు మరో హీరో పేరు తెరపైకి వచ్చింది. అతడే కోలీవుడ్ హీరో శింబు. దానికి ఓ కారణం కూడా కోహ్లీయే.

తాజాగా ఓ చాట్ షోలో పాల్గొన్న విరాట్ కోహ్లీని మీకు ఇష్టమైన సాంగ్ ఏమిటి అని యాంకర్ అడగ్గా... శింబు నటించిన 'పాతు తల' సినిమాలోని 'నీ సింగం ధాన్' అని చెప్పాడు. ఆ సాంగ్ అంటే తనకు చాలా ఇష్టమని దాన్ని రిపీట్ మోడ్‌లో వింటానని చెప్పాడు. దీనికి సంబంధించిన వీడియోను ఆర్సీబీ తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్‌ని రీషేర్ చేసిన శింబు.. 'నువ్వు నిజంగానే సింహానివి' అంటూ కోహ్లీని ఉద్దేశించి కామెంట్ చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. దీంతో విరాట్ కోహ్లీ బయోపిక్‌లో నటించేది శింబు అంటూ నెటిజన్లు వైరల్ చ్నేన్నారు. శింబు నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్' విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా కమల్ హాసన్ ఇచ్చిన జాకెట్ వేసుకుని ఇన్‌స్టాలో ఫోటో షేర్ చేశాడు. ఆ లుక్ సరిగ్గా విరాట్‌లాగే ఉండటంతో.. కోహ్లీ బయోపిక్‌లో హీరో ఫిక్స్ అయిపోయాడంటూ నెటిజన్లు అంటున్నారు. మరి దీనిపై శింబు, విరాట్ ఎలా స్పందిస్తారో చూడాలి.

దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్న కోహ్లీ బయోపిక్ అంటే దానికుండే క్రేజే వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే చాలామంది హీరోలు ఆ బయోపిక్‌లో నటించేందుకు తాపత్రయపడుతున్నారు. బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ తనకు కోహ్లీ పాత్రలో నటించాలనుందని గతంలో మనసులో మాట బయటపెట్టాడు. విరాట్ కోహ్లీ బయోపిక్‌లో రణ్‌బీర్ కపూర్ సరిగ్గా సరిపోతాడని దినేష్ కార్తీక్ కూడా అభిప్రాయపడ్డాడు. అక్కినేని అఖిల్ కూడా కోహ్లీ బయోపిక్‌లో నటించాలని ఉందని ఓ సందర్భంలో తన కోరికను బయటపెట్టాడు.

# రెండు రోజుల్లో ఎంత కొల్లగొట్టాడంటే?



నాని హిట్ 3 చిత్రానికి ఓ మోస్తరుగా మంచి రివ్యూలు వచ్చాయి. హిట్ 3 చిత్రానికి పర్వాలేదనే టాక్ రాగా.. రెట్రో సినిమాకు మాత్రం బిలో యావరేజ్, యావరేజ్ టాక్ వచ్చింది. ఇక రెట్రో లాంటి స్లో నెరేషన్ ఉన్న చిత్రాలు తెలుగులో ఆడటం చాలా అరుదున్న సంగతి తెలిసిందే. హిట్ 3 లాంటి మాస్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాలనే ఎక్కువగా చూస్తారు. అసలే కొన్ని రోజులుగా థియేటర్లలో జనాలు లేక, రాక టాలీవుడ్ వెలవెలబోయింది. ఇక ఈ హిట్ 3 సినిమాతో జనాలు మళ్లీ థియేటర్లలో సందడి చేస్తున్నారు.

నాని హిట్ 3 చిత్రానికి మంచి ఓపెనింగ్స్ వచ్చాయని, నెంబర్ వన్ ఇండియన్ మూవీ అని కూడా పోస్టర్లో వేసుకున్నారు. డే వన్ దాదాపు 43 కోట్ల రేంజ్‌లో వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇక సూర్య చిత్రానికి 45 కోట్ల రేంజ్‌లో గ్రాస్ వచ్చిందని ప్రకటించారు. రెట్రో చిత్రానికి ఎలాంటి బజ్ లేకపోయినా, టాక్ రాకపోయినా అంత ఎలా వస్తుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. హిట్ 3 పోస్టర్‌ను చూసి రెట్రోకి కాస్త ఎక్కువ వేయాలని అలా వేసినట్టుంది అంటూ ట్రోలింగ్ చేస్తున్నారు. ఇంత వరకు అయితే రెట్రో రెండో వసూళ్లకు సంబంధించిన లెక్కల్ని అయితే బయట పెట్టలేదు.

హిట్ 2 చిత్రానికి రెండో రోజు కూడా మంచి వసూళ్లు వచ్చాయి. దాదాపు 20 కోట్ల వరకు రాబట్టింది. అలా రెండ్రోజుల్లో ఈ హిట్ 3 చిత్రం 62 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి ప్రకటించారు. చూస్తుంటే ఈ చిత్రం వీకెండ్ లోపే 90 నుంచి వంద కోట్లు కొల్లగొట్టేలా ఉంది. ఇక వచ్చే వారం కూడా పెద్ద చిత్రాలేవీ లేకపోవడంతో హిట్ 3కి మరింత కలిసి వచ్చే అవకాశం ఉంది. నాని మాత్రం ఇప్పుడు చెప్పి మరీ హిట్లు కొడుతున్నాడు. అటు నిర్మాతగా, ఇటు హీరోగా నాని దూసుకుపోతోన్నాడు. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం అంటూ ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లు కొట్టాడు. ఇక నిర్మాతగా కోర్ట్ మూవీతో నాని మీద మరింత గౌరవం పెరిగిపోయింది. ఇప్పుడు హిట్ 3 చిత్రంలో అటు నిర్మాతగా, ఇటు హీరోగా మంచి విజయాన్ని అందుకుంటున్నాడు. ప్రస్తుతం హిట్ 3 కాస్తా బ్లాక్ బస్టర్ హిట్ రేంజ్‌లో దూసుకుపోయేట్టు కనిపిస్తోంది. లాంగ్ రన్‌లో హిట్ 3 ఏ రేంజ్ వరకు వెళ్తుందో చూడాలి. ఇక హిట్ నాలుగో పార్ట్ అప్డేట్ ఎప్పుడు ఉంటుందో చూడాలి.